క్లుప్తంగా

అదనపు తరగతి గదులు ప్రారంభం

బూర్గంపాడు: మండల పరిధిలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదులను గురువారం ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ ప్రారంభించారు. సమారిటన్ ఫర్ ది నేషన్ వారి ఆధ్వర్యంలో ఎస్ఎస్, సీఈజెడ్ఈ సాఫ్ట్ వేర్ గ్రూప్ వారి సహకారంతో సుమారు రూ.5 లక్షల వ్యయంతో ఈ గదులను నిర్మించగా.. సంస్థ ఫౌండర్ రామ్ కుమార్‌తో కలిసి డీడీ మణెమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ లాల్, సంస్థ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు ‘గట్టు’ జాతర

కరకగూడెం: ఏటా కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని మండలంలోని సమత్ భట్టుపల్లికి 5 కిలోమీటర్ల దూరాన నందిగామ తోగు ప్రాంగణంలో నిర్వహించే గట్టు జాతర మొదలైంది. శుక్రవారం జరిగే జాతరకు ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల నుంచి భక్తులు హాజరవుతారు. ఈ మేరకు తల్లులను దర్శించి దీవెనలు పొందాలని దేవరబాల పోలెబోయిన సుందరయ్య కోరారు. గట్టు జాతరగా ప్రసిద్ధి పొందిన ఇక్కడ సమ్మక్క - సారలమ్మ కొలువై ఉన్నారు. గుట్టల మధ్య ప్రత్యేకంగా నిర్మించిన మండపంలో దేవతలను భక్తులు దర్శించుకుని పూజలు చేస్తారు. కాగా, గురువారం సాయంత్రం ప్రత్యేక పూజలు మొదలయ్యాయి. శుక్రవారం పౌర్ణమి సందర్భంగా సమ్మక్క, పగిడిద్ద రాజుల ఎదుర్కోలు, కల్యాణం ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

సద్వినియోగం చేసుకోవాలి

దుమ్ముగూడెం: ప్రభుత్వం అధీనంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. గురువారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. తహసీల్దార్ అశోక్ కుమార్ , సొసైటీ చైర్మన్ కిలిమి ఎల్లారెడ్డి, సొసైటీ కార్యదర్శి హిమబిందు, పాలకవర్గం, శ్రీనుబాబు, బొల్లి సూర్యచంద్రరావు, లక్ష్మీపతి, పూర్ణయ్య, భద్రమ్మ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు, నాయకులు, మట్టా శివాజీ గారు, తెల్లం హరి, దర్శి సాంబశివరావు, రమేష్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

అశ్వాపురం: స్నేహితుడు మరణించడంతో కష్టాల్లో ఉన్న అతని కుటుంబానికి మిత్రులు చేయూతనిచ్చారు. మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన తొవిటి మురళి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మురళి తండ్రి పాండయ్య రెండు నెలల క్రితం మృతి చెందాడు. కుటుంబం కష్టాల్లో ఉండటంతో మురళితో చదువుకున్న 2000-01 పదో తరగతి స్నేహితులు రూ.21,800 సమకూర్చి గురువారం మురళి కుటుంబసభ్యులకు అందజేశారు. మిత్రులు తులసి అశోక్, గుంజాల శంకర్, సైదులు, రామాచారి, శ్రీనివాస్, లింగమల్లు, సురేష్, చంద్రశేఖర్, వీరరాఘవులు, లింగయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల ఆవిష్కరణ

అశ్వారావుపేటరూరల్: మండలంలోని కొత్త మామిళ్లవారిగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, సరస్వతీ దేవీ విగ్రహాలను గురువారం ఆవిష్కరించారు. ముందుగా బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు విగ్రహాలను స్థానిక ఎంఈఓ ప్రసాద్‌రావు, కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. హెచ్ఎం నర్సింహారావు, నాయకులు జూపల్లి ప్రమోద్, నండ్రు రమేష్, ఫణీంద్ర కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం

మణుగూరుటౌన్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని సింగరేణి సేవా సమితి, వైద్య ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో మండల పరిధిలోని శాంతినగర్, పగిడేరులో ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గురువారం వైద్యులు మణి పగిడేరులో 68 మందికి, శాంతినగర్‌లో 127 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిబ్బంది విద్యారాణి, రాము, హరీశ్, మారేశ్వరరావు, ఎండి.యూసఫ్ తదితరులు ఉన్నారు.

కూలి రేట్లు పెంచాలి

దుమ్ముగూడెం: హోల్ హమాలీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) దుమ్ముగూడెం మండలం కమిటీ సమావేశం హమాలీ వర్కర్ మట్టా వసంతరావు అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.పద్మ, హమాలీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి మంగయ్య మాట్లాడుతూ.. పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీ కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. రేట్ల పెంపునకు ఈ నెల 16న పనులు బంద్‌కు నిర్ణయించారు. కార్యక్రమంలో హమాలి కార్మికులు శివకుమార్, వెంకటేష్, బట్టి ప్రశాంత్, ఖాదర్ బాబు, వెంకటేష్, శ్రీను పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

దివంగత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని గురువారం ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు నెహ్రూ విగ్రహం, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల అవరణలో విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించి.. బహుమతులు అందించారు. పలువురు విద్యార్థులు స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలో అలరించారు. పలు పాఠశాలల్లో స్వయం పాలన దినోత్సవం నిర్వహించగా.. విద్యార్థులే ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించారు.

– సాక్షి నెట్‌వర్క్



దుమ్ముగూడెం: నెహ్రూ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



భద్రాచలంటౌన్: లిటిల్ ఫ్లవర్స్ స్కూల్‌లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎంఈఓ రమాదేవి



అన్నపురెడ్డిపల్లి: ఎర్రగుంట జెడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా వ్యవహరిస్తున్న విద్యార్థిని



బూర్గంపాడు: నృత్యం చేస్తున్న చిన్నారులు



గుండాల: ఉపాధ్యాయులుగా విద్యార్థులు



దమ్మపేట: అంకంపాలెం ఆశ్రమ పాఠశాలలో నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులు..



కరకగూడెం: విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న ఎంఈఓ మంజుల

మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యం



అశ్వాపురం పీహెచ్‌సీలో ఓపీ రికార్డు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

అశ్వాపురం: మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో మండలంలో ప్రధాన సాగునీటి వనరైన తుమ్మలచెరువులో గురువారం ఉచిత చేపపిల్లలను ఆయన వదిలారు. రూ.20 లక్షలతో సీతారాంపురం, ఆనందాపురం గ్రామ పంచాయతీల్లో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. మండల కేంద్రంలో పీహెచ్‌సీని ఎమ్మెల్యే తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో ఓపీ రికార్డు పరిశీలించి రోగులతో మాట్లాడి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పాము కాటుతో పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న వ్యక్తితో మాట్లాడి ఆరోగ్యం ఎలా ఉందో తెలుసుకున్నారు. పీహెచ్‌సీలో గదులు, పీహెచ్‌సీ ఆవరణను పరిశీలించారు. ప్రజలకు మంచి సౌకర్యాలతో మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారి సంకీర్తనకు, సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు ఎమ్మెల్యేను కలిసి.. మీటింగ్ హాల్ షెడ్‌ను ఏర్పాటు చేయాలని విన్నవించారు. మొండికుంటలో అనారోగ్యంతో మృతి చెందిన కౌసల్యమ్మ మృతదేహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. గ్రామాల్లో ప్రజలతో ఎమ్మెల్యే మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. సీఐ అశోక్‌రెడ్డి, తహసీల్దార్ స్వర్ణలత, ఏఈ చక్రధరాచారి, మాజీ ఎంపీపీలు ముత్తినేని సుజాత, ఊసా అనిల్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ కమిటీల ఎన్నిక

భద్రాచలంఅర్బన్: భద్రాచలం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. పట్టణంలోని రాఘవ నిలయంలో జరిగిన సమావేశంలో 11 మందితో కూడిన నూతన కమిటీ ఎన్నికైంది. అధ్యక్షుడిగా బీ.వీ.రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సోమరౌతు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా గిరిప్రసాద్, సహాయ కార్యదర్శిగా దుద్దుకూరి జ్ఞానయ్య, కోశాధికారిగా యడమకంటి దుర్గాప్రసాద్‌రెడ్డిని ఎన్నికయ్యారు. అలాగే, కార్యవర్గ సభ్యులుగా యర్రంశెట్టి కృష్ణ, శ్రీశ్రీ, రాజాకిరణ్, రంజిత్, దిలీప్‌కుమార్, కాటా సత్యం ఎన్నిక కాగా, కోడూరి సత్యనారాయణ, జేవీ.రత్నం, తోకల నాగేశ్వరరావును గౌరవ సలహాదారులుగా ఎన్నుకున్నారు.

అశ్వారావుపేట ప్రెస్‌క్లబ్..

అశ్వారావుపేట: అశ్వారావుపేట ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. స్థానిక కెమిలాయిడ్స్ గెస్ట్‌హౌజ్ ఆవరణలో ఎన్నిక జరగగా.. తొలుత పాత కార్యవర్గాన్ని సన్మానించారు.



అశ్వారావుపేటరూరల్: నూతనంగా ఎన్నికైన ఉపాధ్యక్షుడు, అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి

అధ్యక్ష స్థానానికి ఓటింగ్ నిర్వహించగా తిరుమలశెట్టి అప్పారావు గెలుపొందారు. ఉపాధ్యక్షుడిగా మహ్మద్ ముజాఫర్ ఖాన్, కార్యదర్శిగా ఎస్‌కే.వలీపాషా, కోశాధికారిగా శీమకుర్తి రవికిరణ్, సహాయ కార్యదర్శిగా కేసుపాక నర్సింహారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో తోకల హరీష్, ఎస్‌కే.మౌలాలి, ఎస్.శ్రీనివాసరావు, కలపాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌పై దాడి ఘటనకు నిరసన



చంద్రుగొండ: తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఉద్యోగులు



దుమ్ముగూడెం: నిరసన తెలియజేస్తున్న రెవెన్యూ సిబ్బంది

చంద్రుగొండ: కొడంగల్‌లోని దుద్యాల మండలం లగచర్లలో కలెక్టర్‌పై దాడిని నిరసిస్తూ తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగులు గురువారం కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి దాడుల పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీఓ అశోక్, డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్న, కార్యాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది గురువారం నల్లబ్యాడ్జీలు ధరించి భోజన విరామ సమయంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దాడి చేసిన వారు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కె.నరసింహారావు, గిర్దవర్లు కల్లూరి వెంకటేశ్వర రావు, గజ్జల నరసింహారావు, జూనియర్ అసిస్టెంట్ భారతి, టైపిస్ట్ శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మణుగూరురూరల్: వికారాబాద్ జిల్లా కలెక్టర్, ఇతర అధికారులపై దాడి ఘటన ఖండిస్తూ టీజీఈజేఏసి పిలుపు మేరకు మణుగూరు మండల పరిషత్ కార్యలయ ఆవరణలో అధికారులు, ఉద్యోగులు నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మణుగూరు ఎంపీఓ పల్నాటి వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు మణికిరణ్, ప్రసాద్, విజయ్‌కుమార్, సంధ్య, విజయలక్ష్మి, పూజ తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

భద్రాచలంఅర్బన్/మణుగూరురూరల్: ఆర్టీసీ ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడంతో పాటు సలహాలు స్వీకరించేందుకు శుక్రవారం డయల్ యువర్ డీఎం నిర్వహించనున్నట్లు భద్రాచలం, మణుగూరు డిపో మేనేజర్లు తిరుపతి, శ్యాంసుందర్ వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. మణుగూరు డిపోలో పరిధిలోని ప్రయాణికులు మధ్యాహ్నం 3 నుంచి 4గంటల వరకు 99592 25963నంబర్‌కు ఫోన్ చేయాలని డీఎం సూచించారు. అలాగే, భద్రాచలం డిపో పరిధిలోని ప్రాంతాల ప్రజలు సాయంత్రం 5 నుంచి 6గంటల వరకు 99592 25960నంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు.

మిరప తోటల పరిశీలన

ములకలపల్లి: మండలపరిధిలోని కమలాపురానికి చెందిన పలువురు రైతుల మిరప తోటలను వ్యవసాయాధికారులు పరిశీలించారు. ఏడీఏ రవికుమార్ గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించి, పంటచేలను పరిశీలించారు. చీడపీడల నివారణ, పంట సంరక్షణపై పలుసూచనలు చేశారు.

నేత్రదానం..

మణుగూరుటౌన్: మండల పరిధిలోని కూనవరం పంచాయతీకి చెందిన మడకం గంగయ్య (40) గురువారం అనారోగ్యంతో మృతి చెందగా.. అతని నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. భద్రాచలం అగర్వాల్ ఐ బ్యాంక్ ప్రతినిధులు నేత్రదానం ఆవశ్యకతను భార్య లక్ష్మి, కుమారుడికి వివరించగా.. నేత్రదానం చేసేందుకు అంగీకరించారు. అంగీకార పత్రం అందుకున్న ఐ బ్యాంక్ ప్రతినిధి జానీ సదరు కుటుంబ సభ్యులను అభినందించారు.

నాణ్యత పెంచాలి

మణుగూరుటౌన్: ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇతర బొగ్గు సంస్థలకు దీటుగా సింగరేణి సంస్థ బొగ్గు నాణ్యతా ప్రమాణాలను మరింత పెంచుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ఏరియా జీఎం దుర్గం రాంచందర్ అన్నారు. గురువారం ప్రపంచ క్వాలిటీ డే సందర్భంగా బొగ్గు నాణ్యత వారోత్సవాలు-2024ను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు పాల్గొన్నారు.

ఆలయానికి కుర్చీల వితరణ

దుమ్ముగూడెం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి భద్రాచలానికి చెందిన పసుపులేటి సూర్యారావు, వారి కుమారుడు శ్రీనివాసరావులు విజిటింగ్ చైర్‌లను వితరణగా గురువారం అందజేశారు.ఆలయానికి వచ్చే పెద్దవయసు గల భక్తులు కూర్చునేందుకు ఇవి ఉపయోగకరంగా ఉంటాయి. వీటి విలువ సుమారు రూ.25వేల వరకు ఉంటుందని ఆలయ ఇన్‌చార్జ్ అనిల్‌కుమార్ తెలిపారు.

పని దినాలను పెంచండి

దమ్మపేట: కులగణన సర్వేకు కేటాయించిన పని దినాలను పెంచాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రమేష్‌కుమార్ గురువారం ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్వేను మధ్యాహ్నం నుంచి నిర్వహించాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ.. ఉదయం నుండే సర్వే నిర్వహించాలని ఉపాధ్యాయులను స్థానిక తహసీల్దార్లు, ఆర్ఐలు ఒత్తిడి చేయడం సరికాదని అన్నారు. అత్యవసర సెలవులను ఇవ్వాలని కోరారు.

డీఏఓ ఆకస్మిక తనిఖీలు

దమ్మపేట: మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు గురువారం తనిఖీలు నిర్వహించారు. మండల పరిధిలోని నాచారం, దమ్మపేట గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన డీఏఓ.. వ్యవసాయ శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యపు పరిమాణం, నాణ్యత, తేమ శాతం వివరాలను ఎప్పటికప్పుడూ సంబంధిత రిజిష్టర్లలో నమోదు చేసుకోవాలని తెలిపారు. నిబంధనల మేరకు తగినంత తేమ శాతం వచ్చిన తరువాతనే, ధాన్యాన్ని తూర్పారా పట్టించి కాంటాలు వేయాలని జీసీసీ అధికారులకు సూచించారు. సన్న రకం వరి ధాన్యానికి ప్రభుత్వం అదనంగా రూ.500ల బోనస్ ఇవ్వనున్న నేపథ్యంలో రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖరరెడ్డి, జీసీసీ మేనేజరు పాపారావు, ఏఈఓలు దీప్తి, వినోద్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.



దమ్మపేట యార్డులో ధాన్యం తేమ శాతాన్ని పరీక్షిస్తున్న వ్యవసాయ శాఖ అధికారి బాబురావు

మాట నిలబెట్టుకుంటాం..

ములకలపల్లి: తమ ప్రభుత్వం ప్రకటించిన విధంగా సన్నబియ్యం క్వింటాకు రూ.500 బోనస్ చెల్లించి, ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మాధారం యార్డులో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చివరి ధాన్యపు గింజ వరకూ కొనుగోలు చేస్తామని తెలిపారు. రైతన్నలు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని, తేమ శాతం 17 ఉండేలా జాగ్రత్త వహించాలని సూచించారు. అన్నదాతలకు అసౌకర్యం కలుగకుండా చూడాలని సిబ్బందినని ఆదేశించారు. తొలుత పాతగంగారం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. రూ.2 కోట్ల వ్యయంతో నియోజనవర్గ పరిధిలోని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. అనంతరం ములకలపల్లిలోని వైఎస్సార్ నగర్ సమీపంలో రూ.16 లక్షల వ్యయంతో నిర్మించిన హెల్త్ సబ్ సెంటర్ ప్రారంభించారు. మరోవైపు, మండలపరిధిలోని పాతగంగారంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన బాలల దినోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. దేశ నాయకుల వేషధారణలోని విద్యార్థులతో సరదాగా గడిపారు. కార్యక్రమాల్లో డీఎంఅండ్ హెచ్‌ఓ భాస్కర్ నాయక్, ఆర్డీఓ మధు, డీసీఓ కుర్షీద్, డీఎస్ఓ రుక్మిణీదేవి, డీఎం త్రినాథ్, తహసీల్దార్ గుడ్ల పుల్లారావు, ఎంపీడీఓ మహాలక్ష్మి, ఎంపీఓ లక్ష్మయ్య, ఏఓ అరుణ్‌బాబు, ఏసీడీపీఓ సీత, సూపర్‌వైజర్ నాగమణి, డాక్టర్ దీపక్ రెడ్డి, పీఏసీఎస్ చైర్ పర్సన్ నడిపల్లి సునంద, సీఈఓ కుంచారపు శ్రీనివాసరావు, మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి తదితరులు పాల్గొన్నారు.



ములకలపల్లి: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

వినతుల వెల్లువ..

దమ్మపేట: అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల ప్రజలు స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు పలు సమస్యలపై వినతి పత్రాలను అందజేశారు. గురువారం మండలంలోని గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు తమ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు. ఎమ్మెల్యే స్పందిస్తూ.. సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాల్సిందిన సంబంధిత అధికారులకు ఫోన్‌లో సూచించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

అశ్వారావుపేటరూరల్: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన ఘటన గురువారం రాత్రి మండలంలో జరిగింది. బాధితుల కథనం ప్రకారం.. ఏపీలోని ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం ఎర్రబోరు గ్రామానికి చెందిన అర్జా ప్రసాద్, భార్య కవిత, రెండేళ్ల బాలుడు జన్ని, కుమార్తె దూషితో కలిసి అశ్వారావుపేట నుంచి తమ స్వగ్రామానికి వెళ్తున్నారు. ఈ క్రమంలో మండలంలోని నారాయణపురం వద్దకు చేరుకోగానే ఎదురుగా వాహనాన్ని వచ్చింది. దానిని తప్పించే క్రమంలో ప్రధాన రహదారిపై ఆరబోసిన ధాన్యంపై తమ ద్విచక్రవాహనం ఎక్కి అదుపుతప్పి పడిపోయింది. ఈ ప్రమాదంలో బాలుడు జన్ని తలకు స్వల్ప గాయాలు కాగా, భార్య కవితకు తీవ్ర గాయాలయ్యాయి. అపస్మారక స్థితిలోకి వెళ్లింది. గమనించిన స్థానికులు బాధితులను అశ్వారావుపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. వైద్యులు చికిత్స చేశారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఏలూరు ఆస్పత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదాలు అరికట్టాలి



పొదెం వీరయ్యకు సమస్యను వివరిస్తున్న సీఐ సంజీవరావు

భద్రాచలంటౌన్: విద్యాసంస్థల సమీపంలో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి తగు రక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య పోలీస్ అధికారులకు సూచించారు. భద్రాచలం పట్టణంలోని నన్నపనేని మోహన్ హైస్కూల్, శ్రీ చైతన్య స్కూల్ సమీప రహదారిని గురువారం ఆయన పరిశీలించారు. అయా పాఠశాలలు వదిలే సమయంలో ఇసుక లారీలు సరిహద్దు రాష్ట్రం నుంచి ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని సీఐ సంజీవరావుని ఆదేశించారు.

అభివృద్ధిని ఓర్వలేకే తప్పుడు ఆరోపణలు

మణుగూరుటౌన్: గతంలో పాయం వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేగా ఉన్న సమయాన రూ.100 కోట్ల అంచనాతో పర్ణశాల-రాయిగూడెం మధ్య వంతెన మంజూరు చేయిస్తే ఆ తర్వాత గెలిచిన రేగా కాంతారావు పనులు చేయించలేకపోయారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్ అన్నారు. మణుగూరులో గురువారం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులతో ప్రజల్లో వస్తున్న ఆదరణ ఓర్వలేక పాయంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు శివసైదులు, నాయకులు దొబ్బల వెంకటప్పయ్య, కూచిపూడి బాబు, రహీం పాషా, కూరపాటి సౌజన్య, గాండ్ల సురేశ్, గుడిపూడి కోటేశ్వరరావు, పెనుగొండ సాంబశివరావు, తరుణ్‌రెడ్డి, మాదాడి రాజేశ్, గణేశ్‌రెడ్డి, మానస, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

ఆలయాల్లో అన్నదానం

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్‌లోని సాయిబాబా మందిరంలో గురువారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. పట్టణానకి చెందిన కురుచేటి రామచంద్ర మూర్తి, శ్రీనివాసరావు దంపతులతో పాటు ఉప్పల శారద స్వామివారి భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేయగా.. సుమారు 2500 మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, కోశాధికారి కుంచాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మణుగూరురూరల్: మండలంలోని సాయినగర్‌లో ఉన్న శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం మణుగూరు ప్రాంతానికి చెందిన పన్నాల రాఘవరెడ్డి-లక్ష్మి దంపతులు, వారి కుమారుడు హర్షవర్ధన్ రెడ్డి, కుమార్తె మృదులలు పూజలు నిర్వహించి, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్నదాత దంపతులను ఆలయకమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దోసపాటి నాగేశ్వరరావు, సీహెచ్ బాలకేశవరావు, అర్చకులు పవన్ కుమార్ వర్మ, గుమస్తా వెంకన్న, సాయి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

సహకార వారోత్సవాలు ప్రారంభం



అన్నపురెడ్డిపల్లి: సహకార జెండా ఆవిష్కరిస్తున్న సొసైటీ వైస్‌చైర్మన్ వెంకటనారాయణ

అశ్వారావుపేటరూరల్: అఖిల భారత సహకార వారోత్సవాలను గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని నారాయణపురం, అశ్వారావుపేట సహకార కార్యాలయాల ఎదుట ఆయా సొసైటీ చైర్మన్లు నిర్మల పుల్లారావు, చిన్నంశెట్టి సత్యనారాయణ, స్థానిక డీసీసీబీ బ్యాంకు వద్ద మేనేజర్ అనూష చేతుల మీదుగా జెండా ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో సొసైటీ సీఈఓ మానేపల్లి విజయ్‌బాబు, సొసైటీ డైరెక్టర్లు, బ్యాంక్ సిబ్బంది రాంసుందర్, భానుమతి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి(చంద్రుగొండ): మండలంలోని గుంపెన గ్రామంలోని సహకార పరపతి సంఘంలో సహకార వారోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. సొసైటీ వైస్‌చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ సహకార పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ లక్ష్మీహరిత, సొసైటీ సీఈఓ సున్నం వెంకటేశ్వర్లు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మణుగూరురూరల్: మండలంలోని మణుగూరు ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం కార్యాలయంలో 71వ అఖిల భారత సహకార వారోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు స్వర్గీయ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించి సహకార జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సంఘ సీఈఓ జ్ఞానదాస్, సిబ్బంది తాజుద్దీన్, రాఘవులు, సతీష్, రైతులు అక్కి నర్సింహారావు, ఉప్పుతల రామారావు తదితరులు పాల్గొన్నారు.